


సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,7 అక్టోబర్ 2025

8 పేజీలు


### పరిశుభ్ర భారతదేశం కోసం

# ప్రజల సహకారం

**- కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెలే అంజిబాబు, ఎంపి 'పాకా', కలెక్టర్ నాగరాణి**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ ప్రధానోత్సవం కార్యక్రమానికి సోమవారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు,పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంట త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ స్వచ్ఛత విషయంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలు చెప్పుకునే అంతమార్పు ప్రజల సహాయ సహకారాలతోనే సాధ్యమన్నారు. భారతదేశం అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని దీనితోపాటు పరిశుభ్రభారత్‌అనేటువంటి ఆరోగ్యవంతమైన భారతదేశం కావాలన్నారు.2014లో భారత్ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ బాధ్యతలు స్వీకరించిన తరువాత అక్టోబర్ 2గాంధీ జయంతిన స్వచ్ఛభారత్ ఉద్యమానికి పెద్ద ఎత్తున దేశంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని నేడు దాదాపు చాలా విభాగాల్లో కొంతమందిని ఎంపిక చేసి అవార్డులను ఇచ్చేటటువంటి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.నేడు మన జిల్లాకలెక్టర్ రాష్ట్రంలోనేసమర్ధవంతమైన కలెక్టర్‌గా నిలుస్తున్నారని ,అన్ని జిల్లాల్లో యూరియా కొరత ఉంటే రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లా మాత్రమే యూరియ కొరత లేకుండాముందస్తుచర్యలు తీసుకున్నందుకు ఈసందర్భంలో జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో నరేంద్ర మోడీ ప్రధాని

- తరువాయి 2లో..



## చట్టాలపై అవగాహన

## కలిగి ఉండాలి

- కమిషన్ దృష్టికి సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం
- గిరిజన గ్రామాలను సందర్శించిన ఎస్టి కమిషన్ సభ్యుడు హుస్సేన్

**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతాల నివాసులకు విద్య, వైద్యం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలను కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ అన్నారు ముందుగా పోలవరం నియోజకవర్గంలో పరిధిలో ఉన్నటువంటి గిరిజన ప్రాంతాల పర్యటనకు వచ్చినఆయన, కొయ్యలగూడెం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు గిరిజన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ఎస్టి కమిషన్ పరిధిలో కి వచ్చిన ఎన్నో సమస్యలను పరిష్కరించమని ప్రజలు ముందుగా వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.కేంద్ర ప్రభుత్వం సంస్కరణలో భాగంగా తీసుకువచ్చిన జిఎస్టిలో మార్పులు పేదలకు ,మధ్యతరగతి వారికి ఎంతో లాభదాయకంగా

- తరువాయి 2లో..

### పోలీసుల పిజిఆర్ఎస్‌కు

## 45 ఫిర్యాదులు : జిల్లా ఎస్‌పి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ నిర్వహించారు. మొత్తం 45 ఫిర్యాదులు అందగా, వాటిలో ఎక్కువగా భూవివాదాలు,కుటుంబ తగాదాలు,మోస పూరిత లావాదేవీలకు సంబంధించిన ఎక్కవపిర్యాదులు అందినవి, ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేసి నివేదికలను

- తరువాయి 2లో..

## స్వర్ణ - స్వచ్ఛ ఏలూరు జిల్లాగా తీర్చిదిద్దాలి

- ప్రజలు భాగస్వాములు కావాలి
- కలెక్టర్ వెట్రిసెల్వి,జడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీ,మేయర్ నూర్జహాన్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాను 'స్వర్ణ ఏలూరు - స్వచ్ఛ ఏలూరు'గా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములుకావాలని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు.స్థానిక సి.ఆర్.రెడ్డి కళాశాల ఆడిటోరియం లో సోమవారం సాయంత్రం జరిగిన జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,నగరమేయర్ షేక్‌నూర్జహాన్, వివిధ శాఖల అధికారులతో కలిసి అందించారు. ముందుగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,నగర మేయర్ షేక్ నూర్జహాన్,జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంక్రాంతిలోగా జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల సాధన లక్ష్యాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అధికారులు, ప్రజలు కలిసికట్టుగా మనసు పెట్టి పనిచేస్తే 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో అన్ని విభాగాలలోనూ రాష్ట్రస్థాయి అవార్డులను సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిచే అవార్డులు తీసుకో వచ్చున్నారు.ప్రస్తుతం ఏలూరు జిల్లా రాష్ట్ర స్థాయిలో 2,జిల్లాస్థాయిలో 51 స్వచ్ఛ అవార్డులు సాధించిందని, రానున్న స్వచ్ఛఅవార్డుల సమయానికి ప్రస్తుతం సాధించిన అవార్డులకు

- తరువాయి 2లో..

## గృహ నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోండి

**- మంత్రి పార్ధసారధిని కోరిన విప్ నాయకర్**



**విజయవాడ /నర్సాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్ ,నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్ధసారథిని మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం విజయవాడలోని మంత్రి కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా నాయకర్ నరసాపురం నియోజకవర్గ ప్రజల తరఫున మాట్లాడుతూ గృహ పథకాలను వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువచ్చి,అర్హులైన కుటుంబాలకు సకాలంలో ఇళ్లు అందేలా

- తరువాయి 2లో..

# బాణసంచా కేంద్రాలలో పోలీసుల తనిఖీలు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** బాణాసంచా తయారీ కేంద్రాలపై ఇన్స్పెక్టర్ ఎం.వి సుభాస్, ఎస్ఐ జబీర్ సిబ్బంది సోమవారం తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, జంగారెడ్డి గూడెం డిఎస్పీ యు రవిచంద్ర పర్యవేక్షణలో, జంగారెడ్డి గూడెం ఇన్స్పెక్టర్ ఎం వి సుభాస్ ఎస్ఐ జబీ ర్ పోలీస్ సిబ్బందితో కలిసి జంగారెడ్డి గూడెం పరిధిలో ఉన్న బాణాసంచా తయారీ నిల్వ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం వి సుభాస్ మాట్లాడుతూ దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కొందరు వ్యక్తులు అక్రమంగా బాణాసంచా తయారీ, నిల్వ లేదా విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం అందిందని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందుగా తనిఖలు చేసి నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాణాసంచా తయారీకి సంబంధించిన కేంద్రాల యజమానులు సంబంధిత అధికారుల అనుమతులతో మాత్రమే నడపాలన్నారు.పేలుడు పదార్థాలు నిల్వ చేసేటప్పుడు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని,అనుమతులు లేని వారు తయారీ లేదా విక్రయాలు చేపడితే పేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, అక్రమ బాణాసంచా తయారీ లేదా నిల్వ




జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 112 కు లేదా జంగారెడ్డి గూడెం పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. బాణసంచా తయారీ కేంద్రాల వద్ద సదరు కేంద్రాల యజమానులు ఇసుక ను నీటిని అందుబాటులో ఉంచాలని ఎటువంటి ప్రమాదాలు సంభవించిన ఎదుర్కోవడానికి కావలసినటువంటి చర్యలు తీసుకోవాలని సిఐ సూచించారు.

# యువకుడి ప్రాణం కాపాడిన ఏలూరు మూడో పట్టణ పోలీసులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** 3వ టౌన్ సీఐ కోటేశ్వరరావుకు రాబడిన 112 కాల్ సమాచారం మేరకు ఎస్సై రాంబాబు పర్యవేక్షణలో 3వ టౌన్ కానిస్టే బుల్ నరేంద్ర సంఘటనా స్థలానికి వెంటనే చేరుకున్నారు. కానిస్టేబుల్ నరేంద్ర యువకుడు జూట్ మిల్ ఫ్లైఓవర్ కింద ఉన్న రైలు పట్టాలపై పరిగెడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకోపోతుండగా చాకచక్యంగా కాపాడి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. 20 సంవత్సరాల వయసు గల షేక్ ఉమార్ ఫరూక్ అనే యువకుడు బీడీ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు. 7నెల క్రితం మతాంతర వివాహం చేసుకొని జీవిస్తున్న వ్యక్తి కొంతకాలంగా చిన్న చిన్న గొడవలు వలన మనస్థాపానికి గురై ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు.

క్షణాల వ్యవధిలో వెళ్లకపోతే ఎదురుగా వస్తున్న ట్రైన్ కింద మరణిం చేవాడని స్థానికులు తెలుపుతున్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆ యువకుడుని కాపాడినందుకు స్థానికులు,కుటుంబ సభ్యులు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.3టౌన్ సీఐ కోటేశ్వరరావు,ఎస్ఐ రాంబాబు యువకుడికి కౌన్సిలింగ్ నిర్వహించి,తల్లిదండ్రులకు అప్పగించారు.

## స్వర్ణ - స్వచ్ఛ ఏలూరు జిల్లాగా తీర్చిదిద్దాలి

మొదటిపేజి తరువాయి

రెట్టింపు అవార్డులు సాధించేలా లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. జనవరి,1వ తేదీ నాటికి జిల్లాలోని ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిస్థాయిలో నియంత్రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలో 3 వేల ఇళ్ళు, గ్రామీణ ప్రాంతాలలో 5 వేల ఇళ్లలో హెూమ్ కంపోస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 50 వేల ఇళ్లలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటుచేసుకునేలా చూడాలని, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్లు ఏర్పాటు చేయాలని,నగరపాలకసంస్థ పరిధిలోని డంపింగ్ యార్డులో 80 వేల టన్నులకు పైగా ఉన్న వ్యర్థాలను నిర్వహణచేసి తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ స్వచ్ఛంద్ర నిరంతర కార్యక్రమ మని, సంపూర్ణ పారిశు ద్ధ్యసాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రతీ వ్యక్తి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థలో ఇంటింటికి వెళ్లి చెత్తసేకరణ చేస్తున్నామని, ప్రతీ ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్తసేకరణ వాహనాలకు అందించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతీ ఒక్కరూ నిషేదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్,డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, జిల్లా పంచాయతీ అధికారి కె. అనురాధ, డిఎంహెచ్ఓ డా.పి.జె. అమృతం, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, జిల్లా ప్రజారవాణాధికారి షబ్నమ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోండి

మొదటిపేజి తరువాయి

చూడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మంత్రి,నాయకర్ విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించి, తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## పల్లె పల్లెకు మద్యం పంపే ప్రభుత్వం - గిరిజన పిల్లలకు మంచినీళ్ళు ఎందుకివ్వదు ?

ఏలూరు,మేజర్ న్యూస్ : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన విషాదకర సంఘటన గిరిజన విద్యార్థుల జీవితాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మరోసారి బహిర్గతం చేసిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ అన్నారు.



ఈ పాఠశాలలో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 611 మంది గిరిజన బాలికలలో ఇద్దరు విద్యార్థినులు తోయిక కల్పన (9వ తరగతి) గత నెల 26న, పువ్వల అంజలి (10వ తరగతి) ఈ నెల 1న విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ పచ్చకామెర్లతో మృతి చెందారు. మరో 120 మందికి పైగా విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురై, వారిలో 37 మంది విశాఖ కేజీహెచ్‌లో, మిగిలినవారు పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ విషాదానికి ప్రధాన కారణం పాఠశాలలో రక్షిత మంచినీటి సరఫరా లేకపోవడం. కలుషిత నీటిని తాగడం వలనే విద్యార్థినులు పచ్చకామెర్ల బారిన పడ్డారని వైద్యులు నిర్ధారించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి, అనారోగ్య పరిస్థితులు విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నాయి.ఆర్ఓ ప్లాంట్లు పనిచేయకపోవడం,ఫిల్టర్లు మార్చకపోవడం, పౌష్టికాహారం అందకపోవడం వలన విద్యార్థులు రక్తహీనత,జ్వరాలు,పచ్చకామెర్లు వంటి వ్యాధులతో బాధపడుతున్నారు.ఈ సమస్యలు కేవలం కురుపాం పాఠశాలలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని గిరిజన విద్యాసంస్థల్లో కొనసాగుతున్నాయని, గిరిజన విద్యార్థుల చదువు, ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని పిడిఎస్ఓ తీవ్రంగా ఖండిస్తుందరి సురేష్ పేర్కొన్నారు.

## పరిశుభ్ర భారతదేశం కోసం ప్రజల సహకారం

మొదటిపేజి తరువాయి

అయిన తర్వాత స్వచ్ఛ భారత్ పై సంకల్పించారని ఆ సంకల్పమే 10 సంవత్సరాల కాలంలో దేశంలో పారిశుధ్య పరిస్థితులలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ సర్వేక్షణ అవార్డ్స్ మాదిరిగానే, స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కూడా స్వచ్ఛతా కార్యకలాపాల్లో అద్భుత ప్రదర్శన చూపిన వారిని గుర్తించి, అన్ని వర్గాలను స్వచ్ఛత స్ఫూర్తిని అందించడానికి, ప్రోత్సహించడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయన్నారు. స్వచ్ఛత మన సంస్కృతి, నాగరికతలతో ఒక భాగంగా ఉండే విధంగా అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శాసనసభ్యులు,పిఎసి చైర్మన్ పులపర్తి రామా ంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు.భీమవరం మున్సిపాలిటీ స్వచ్ఛ మున్సిపాలిటీగా అవార్డు వచ్చినందుకు మున్సిపల్ కమిషనర్ను అభినందించారు. తాడేపల్లిగూడెంకు చెందిన వీర్నాల గౌరి కళాబృందం పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, మొక్కల పెంపకం పై ఇచ్చిన ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది. భీమవరం జి.ఎల్.బి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పరిసరాల పరిశుభ్రతపై ఇచ్చిన సందేశాత్మక ప్రదర్శన ప్రశంసలు అందుకుంది.స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘంతో లైన్స్ క్లబ్ సంయుక్తంగా స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణకు అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి,దాసిరాజు,ఖదిబ్ కైసర్ బానో,డిపిఓ ఎం రామనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్, కె.రామచంద్రారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు,స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డు గ్రహీతలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మొదటిపేజి తరువాయి

ఉందని నరేంద్ర మోడీ సారధ్యంలోభారతదేశంఅగ్రగామిగా నిలిచిందని ఆయన తెలియజేశారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా గిరిజన మహిళను రాష్ట్రపతిగా నియమించిన ఘనత భారతదేశ నికే దక్కుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్నటువంటి సంచలమైన నిర్ణయాలతో ఇప్పటికే అగ్రరాజ్యాల సరసన భారతదేశ నిలిచి తన ఖ్యాతిని చాటుకుందని ఐక్యరాజ్య సమితిలో స్థానం సంపాదించుకోవడం అదేవిధంగా 193 దేశాలలో 146 దేశాలు భారత్‌కి విధేయతగా ఉండటం సర్వసాధారణ విషయం కాదనిఆయన అన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుభద్ర దేవి ,భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, ప్రధాన కార్యదర్శి నగరపాటి సత్యనారాయణ ,ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ మహిళా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాలదేవి ,పారేపల్లి రామారావు, మగపర్తి సోంబాబు, సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీను, జనసేన మండల అధ్యక్షులు తోట వీర వెంకట సత్యనారాయణ, బాల నరేష్ , చిటికెన రమేష్, వీరవరపు నివాస్, నక్క బాబి, కూటమి నాయకులు, జీలుగుమిల్లి మండలానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్, చాట్రాతి ప్రసాద్, పులగం సుబ్బారెడ్డి, బొరగం వెంకటలక్ష్మి, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, ఉకే సూర్యసంద్రం, బొంతు రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పిజిఆర్ఎస్‌కు 45 ఫిర్యాదులు : జిల్లా ఎస్పి

మొదటిపేజి తరువాయి

సమర్పించవలసినదిగా క్రింది అధికారులకు తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేయకుండా నేరుగా తమ సమీప సబ్-డివిజన్,సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని ఎస్పీ తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయాలనుకునే వారు https://meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చని సూచించారు.ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్-ఫ్రీ నెంబర్ ను సంప్రదించ వచ్చని తెలియజేశారు. ఎవరికైనా అటువంటి ఫోన్ కాల్స్ వస్తే అధైర్య పడకుండగా ప్రజలు వెంటనే ఎడల 1930 కు సమాచారం అందించాలని కోరారు.ఈ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ఏలూరు శ్రీ సత్య సాయి సేవా సంఘం వారు భోజన ఏర్పాట్లు చేశారు.

# మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కోసం రైతు ఉద్యమం





జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కోసం రైతు ఉద్యమం చేపట్టాల ని, అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించా లని, ప్రభుత్వాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం మండల మహా సభ సోమ వారం మండల అధ్యక్షులు బోడిక రామచంద్ర రావు అధ్యక్షతన జరిగింది. సభలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి నాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ మహాసభలో రైతాంగం సమస్యలు చర్చించి, పలు తీర్మానాలు ఆమోదించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. సిఐటియు మండల కన్వీనర్ పసల సూర్యరావు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య మాట్లాడుతూ రైతాంగం సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు తప్ప మరో మార్గం లేదన్నారు.

– జంగారెడ్డిగూడెం మండల నూతన కమిటీ –ఏపీ రైతు సంఘం జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షులుగా అనపర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా బొడ్డు రాంబాబు,ఉపాధ్యక్షులుగా బోడిక రామచంద్ర రావు,గోలి నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా మాంద్రు సూర్యచంద్రం, అల్లూరి వెంకటరామరాజు,మరో ఏడుగురితో నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది.

## గత పది ఏళ్ల తరువాత తెరుచుకొన్న పెనుమంత్ర సొసైటీ లాకర్లు



**పెనుమంత్ర,మేజర్ న్యూస్ :** గత పది సంవత్సరాల నుండి స్థానిక పెనుమంత్ర విశాల సహకార సంఘంలో మూత పడి ఉన్న సేఫ్ లాకర్లు సోమవారం మధ్యాహ్నం తెరుచుకొన్నాయి. ఇంతకాలం పాత సంఘ సెక్రటరీ పై వచ్చిన ఆరోపణలు వల్ల ఈ లాకర్లు మూతపడి సంఘం లోని సభ్యులు గా ఉన్న రైతులకు ఎటువంటి ప్రయోజనం లేకుండా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల నూతనంగా వచ్చిన త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ జవ్వాది సురేష్,సభ్యులు సత్తి సత్యానంద రెడ్డి, పి.విజయ రమేష్ కృషి చేసి,ఇక్కడి లాకర్లను మెంబర్లకు అందుబాటులోకి తెచ్చారు.ఈ లాకర్లులని సభ్యులకు ఉపయోగంలో పెట్టుటకు,సంఘంకు త్వరలో రాబోవు సెంట్రల్ బ్యాంక్ ఏలూరు వారి ద్వారా రానున్న గోల్డ్ లోన్ ప్రాజెక్టుకు ఉపయోగపడేటట్లు సహకార శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నట్టు ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహకార సంఘాల ఎం ఎల్ ఓ ఎం.ఎం. రెహమాన్, సూపర్వ వైజర్సు పులేటి రాంబాబు,సొసైటీ కార్యదర్శి కే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు వాలంటీర్లకు దాతలు సహకారం



కుక్కునూర్,మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతమైన కుకునూరులోని ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం దగ్గర నుండి ఇప్పటివరకు ఉపాధ్యాయులు లేక పేద విద్యార్థులు చాలా బాధపడుతున్నారు పాఠశాలలు ప్రారంభమై సుమారు ఐదు నెలలు అంటే 150 రోజులు ఉపాధ్యాయులు లేక విద్యకు దూరమైన పేద విద్యార్థుల సమస్యను కొందరు రాజకీయ నాయకులు అధికారులు జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసినప్పటికీ ఎటువంటి ఉపయోగం లేకపోయింది అందుకు ఉప్పేరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్థానిక దాతలు చల్లా కోటేశ్వరరావు ,పోలి బోయిన రమేష్ ఇద్దరూ సహకారంతో ఆ పాఠశాలలో పిల్లల కోసం పిల్లల భవిష్యత్తు కోసం విద్య దూరం కాకూడదని ఇద్దరూ వాలంటీర్లను ఏర్పాటుచేసి వారికి నెలకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు చొప్పున జీతం ఇస్తున్నారు ఇటు వంటి దాతలు ను టికి ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ఉంటారు ఆ దాతలను ఆ గ్రామంలోని గ్రామస్తులు తల్లిదండ్రులు,పలువురు వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యవస్థ నిర్మూలన కాదు - వ్యక్తిత్వ వికాసం ముఖ్యం

– ఆర్ఎస్ఎస్ ప్రముఖుల పిలుపుతో



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : వ్యవస్థ నిర్మూలన కాదు వ్యక్తిత్వ వికాసమే ముఖ్యం అనే లక్ష్య సాధనతో దేశభక్తి,జాతీయత, సేవ భావం, క్రమశిక్షణతో కూడిన సమ సమాజ నిర్మాణానికి, సామాజిక సమరసతకు నిరంతరం పనిచేస్తున్న నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్( ఆర్ఎస్ఎస్) అని, ప్రధాన వక్తగా విచ్చేసిన జిల్లా ఆర్ఎస్ఎస్ బౌద్ధిక్ ప్రముఖ్ సుధాకర్ జి అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జీలుగుమిల్లి శ్రీ విద్యా నిధి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు తొలుత శస్త్ర (ఆయుధ) పూజలు జరిగినాయి. విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ మాట్లాడుతూ శీలవంతులైన వ్యక్తుల నిర్మాణం ద్వారా దేశ పరమ వైభవ్ స్థితికి చేర్చుటకు దేశం కోసం ధర్మం కోసం సంఘం నుంచి ఉద్భవించిన ధార్మికపరమైన విశ్వహిందూ పరిషత్ విద్యార్థులలో నైతిక విలువలు కోసం అఖిల భారత విద్యార్థి పరిషత్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ గూడెం ఖండ కార్యవాహ సిహెచ్ వెంకటస్వామి, ఊకా సూర్యచంద్రరావు,కొత్తూరి మోహన్ రావు,గంధం వెంకటేశ్వరరావు, కూరాకుల లక్ష్మణ్, పసుపులేటి కృష్ణమోహన్,బొంతు నాగరాజు, తిప్పాబొట్ల రామకృష్ణ, మృత్యుంజయ శర్మ రేపాక గోపాలం,బొంతు రామకృష్ణ,గుడ్ల రాంబాబు, చా ట్రాతి ప్రసాద్, కే ఎల్ ఎం ప్రసాద్ వేదుల జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే శాంతి ర్యాలీలో ముస్లింలు పాల్గొనాలి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : పాలస్తీనాలోని గాజా ప్రజలకు మద్దతుగా సిపిఐ ఎంఎల్ పార్టీ నిర్వహిస్తున్న ర్యాలీకి హాజరు కావలసిందిగా అన్ని పార్టీలకు, ముస్లిం సోదరులకు కూడా విజ్ఞప్తి చేశారు.

ఈ ర్యాలీ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని, ఈ ర్యాలీని జయప్రదం చేయటానికి ముస్లిం సోదరులను సోమవారం ముస్లిం నాయకుడు షేక్ ముస్తఫా ఆహ్వానించారు. జంగారెడ్డిగూడెం లో జరిగే ఈ శాంతి ర్యాలీకి ప్రజలందరూ పాల్గొని పాలస్తీనా ప్రజలకు మద్దతు తెలియ పరచాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో షేక్ ముస్తఫా, షేక్ బాజీ (టిప్ టాప్), షేక్ యాకూబ్, షేక్ అదిల్ ,షేక్ అక్బర్, నజీర్,అబ్దుల్ షాహి, ముస్తాక్, సయ్యద్ బాజీ,తదితరులు పాల్గొన్నారు.

## వాహన మిత్రతో ఆటో డ్రైవర్లలో ఆనందం



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** వాహన మిత్ర పథకంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కూటమి నాయకులు పేర్కొన్నారు.

సోమవారం మండలంలోని రాచన్న గూడెంలో వాహన మిత్ర పథకం ద్వారా15 వేలు లబ్ది పొందిన ఆటో ఓనర్స్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ పథకం వలన తమకు ఎంతో మేలు జరుగుతుందని ఆటో డ్రైవర్స్ పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు బియ్యం,నిత్యావసర సరుకులు వితరణ



పాలకొల్లు, మేజర్ న్యూస్: పోడూరు మండలం రావిపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన బీరా ఝాన్సి,సత్తెమ్మ కుటుంబాలకు హైకోర్టు న్యాయవాది కర్ర జయ సరిత బియ్యం,నిత్యావసర సరుకులు అందజేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ విధమైన కుటుంబ పోషణ, జీవనాధారం లేని వారిని. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు చేయూతనివ్వడమే లక్ష్యమని అన్నారు.

ఈ కార్య క్రమంలో జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దేవా రాజేష్ గ్రామ అధ్యక్షులువడ్డి సంజీవ కుమార్, గౌరవ అధ్యక్షులు జల్లి మురళీ కృష్ణ. గ్రామ జనరల్ సెక్రటరీ బద్ద శరత్ కుమార్ వాసా జయ చంద్ర శేఖర్, మండల కార్య వర్గ సభ్యులు నల్లి ప్రసాద్,విప్పర్తి ధర్మా రావు,నల్లి నాగరాజు,ఇంజేటి వర ప్రసాద్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు.రాపాక శివ కుమార్, రామానుజుల చిన మధు, కుసుమ ఝాన్సి హేమలత, పసుపులేటి కుమారి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు

– అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ద్వారా అన్ని వర్గాల వారికి అవగాహన కలిగేలా సచివాలయ,సంబంధిత శాఖల జీఎస్టీ ఛాంపియన్స్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సోమవారం సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సెప్టెంబర్, 25వ తేదీ నుండి అక్టోబర్, 18వ తేదీ వరకునాలుగు వారాలుపాటు వారానికి ఒక థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. దీనిలో భాగంగా మొదటి, రెండవ వారాలలో చేపట్టవలసిన కార్యక్రమాలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని సచివాలయ, సంబంధిత శాఖల జీఎస్టీ ఛాంపియన్స్ వారికి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అవగాహన కార్యక్రమాల లక్ష్యాలను పూర్తిచేసి, సంబంధిత కార్యక్రమాల వివరాలను సూపర్ జీఎస్టీ యాప్‌లో ఫోటోలతో సహా అప్లోడ్ చేయాలన్నారు. మొదటివారం ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపు వలన ప్రజలకు కలిగే లబ్దిని తెలియజేయడం జరిగిందని,రెండవ వారంలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో జీఎస్టీ తగ్గింపు కారణంగా రైతాంగానికి కలిగే లాభాలను తెలియజేస్తున్నామన్నారు. రెండవ వారం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, మండల స్థాయిలలో రైతు సేవా కేంద్రం పరిధిలో ఇంకా మిగిలినవారు వెంటనే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,ఈఅవగాహన కార్యక్రమాలను పండగ వాతావరణంను తలపించేలా ట్రాక్టర్లతో ర్యాలీలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, నగరపాలక సంస్థకమీషనర్ ఏ.భానుప్రతాప్, జిల్లావ్యవసాయాధికారి హబీబ్ భాషా,జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ప్రభుతులు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ ,అగ్నిమాపక కేంద్రం కోసం ప్రతిపాదనలు

– ఎమ్మెల్యే బాలరాజు కృషితో నిర్మించుటకు ప్రయత్నాలు

కొయ్యలగూడెం రూరల్ మేజర్ న్యూస్ : గత పాలకుల పరిపాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా అభివృద్ధికి ఆమడ దూరంతో ఉన్న కొయ్యలగూడెం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని కంకణం కట్టుకుని మరి మండల అభివృద్ధికి కృషి చేస్తున్న శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు. ఏజెన్సీ ముఖద్వారం అని పిలవబడే కొయ్యలగూడెం పట్టణం పోలవరం నియోజకవర్గంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు కలిగి ఉంది. అటువంటి మండలాన్ని ప్రభుత్వాలు మారినా మండలం రూపురేఖలు మారకపోవడం అభివృద్ధి చెందకపోవడంతో ప్రజలలో అసంతృప్తి నెలకొనడంతో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఇచ్చిన హామీ మేరకు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అభివృద్ధిని చేసి చూపిస్తాం అని ఎమ్మెల్యే హామీలు నెరవేరుస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్, అగ్నిమాపక కేంద్రం,వంటి నూతన భవనాలు నిర్మించుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ , మంత్రి, శాఖల



అధికారులతోసమావేశం అనంతరం ప్రభుత్వం ముందడుగు వేయడంతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపితే ఆమోదించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని శాసనసభ్యులు తెలియజేశారు.

# ప్రతి గిరిజన కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందాలి





– జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్

వేలేరుపాడు,మేజర్ న్యూస్ : వేలేరుపాడు మండలం మోదేల గ్రామంలో అంగన్వాడీసెంటరు వద్ద సోమవారం వివిధ శాఖల అధికారులు,షెడ్యూల్డ్ తెగల సంఘాలు ప్రతినిధులు, నాయకులు, గిరిజన ప్రజలు సమావేశంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి జలగం ప్రసాదరావుతో కలిసి జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ పాల్గొన్నారు. దొరమామిడి గ్రామం నుండి మోదెల గ్రామం వరకు సుమారు 12 కిలోమీటర్లు జీప్‌పై ప్రయాణం చేశారు.

జాటోత్ హుస్సేన్‌కు గిరిజన ప్రతినిధులు, తండా ప్రజలు అపూర్వ ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుని ఆప్యాయతతో పలకరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి ఏలా జరుగు తున్నాయని, ప్రస్తుత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు లేని గ్రామాలు వివరాలు 15 రోజుల్లోగా నివేదికలు ఇవ్వాలని, మూడు నెలల్లో పనులకు శ్రీకారం చుట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.కొన్ని గ్రామాలు ఇంకా మాజీ మంత్రి జలగం ప్రసాద రావు జెవిఆర్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతి గిరిజనుడుకి స్టీలు కంచం, గ్లాసును,స్వీట్‌ను సభ్యులు జాటోత్ హుస్సేన్ అందజేశారు.ఇచ్చిన ప్రతి అర్జీని స్వీకరించారు.ఈ సందర్భంగా జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలో ప్రతి గిరిజన తండాకు ఇండ్ల నిర్మాణాలు, రహదార్లు, విద్యుత్తు, తదితర మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారని తెలిపారు. ఇక్కడ పరిస్థితులు చూస్తుంటే అధికారుల వైఫల్యం కనబడుతుందని, అలాగే ఇక్కడ ప్రజలు, నాయకులు సరిగ్గా స్పందించలేదని తెలుస్తుంది అన్నారు. ఇప్పటికైనా 15 రోజుల్లోగా పూర్తిస్థాయి నివేదికలు అందజేయాలని, మూడు నెలలోగా పనులకు శ్రీకారం చేసేలా చర్యలు చేపడతానన్నారు. ప్రతి గ్రామంలో సెల్ టవర్లు ఏర్పాటు చేసి సెల్ ఫోన్లు,టీవీలు పనిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఇంచార్జి ఆర్డీవో, యస్సి కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, డియఫ్ వో జి.సతీష్ రెడ్డి,జిల్లా ఆర్డబ్ల్యూయస్ అధికారి జి.త్రినాధబాబు,విద్యుత్ శాఖ ఇఇ ఫీర్ అహ్మద్ ఖాన్, గృహనిర్మాణ శాఖ ఇఇ కె.వి.వి.యస్.ప్రసాదు, డిప్యూటీ వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.సురేష్,మండల వివిధ శాఖల అధికారులు,ఐటిడిఏ ఉద్యోగులు, సిబ్బంది, ఎస్టీ సంఘాల ప్రతినిధులు,నాయకులు,కూటమి నాయకులు,గిరిజనప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని శిక్షించాలి

– దళిత ఐక్యవేదిక కన్వీనర్ గంటా సుందర్ కుమార్



నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం, దేవాలయం పేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని దళిత ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గంట సుందర్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని సీతారాంపురంలో పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఈ సంఘటన జరగటం ఇం తవరకు దోషులను గుర్తించకపోవడం దారుణం అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం చేసే విధముగా రాజ్యాంగ రచన చేశారని అన్నారు. పేదలు, దళితులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి కొన్ని రాయితీలు కల్పించారని, అంబేద్కర్ ఒక్క దళితులకు మాత్రమే నాయకుడు కాదని, ఈ దేశానికి,ఈ దేశ ప్రజలకు దిశా నిర్దేశం చేసిన వ్యక్తి అని అందరూ గమనించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో అంబేద్కర్ విగ్రహాలు పెట్టి, ఆయన తెలివి తేటలు, రాజ్యాంగ స్ఫూర్తికి అనేక దేశాలు సలాం చేస్తున్నాయన్నారు. అటువంటి నాయకుడి విగ్రహానికి నిప్పు పెట్టడం హేయమైన చర్యఅని సుందర్ కుమార్ అన్నారు. వెంటనే వీరిని గుర్తించి కఠినంగా శిక్షించేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిట్టా రామారావు,ఎం సోమయ్య, కాటం చంటి, కే తాతారావు, చవ్వాకుల నాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు కార్యదర్శులు, సర్పంచ్‌లకు శిక్షణ



నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళ, బుధవారాల్లో స్థానికమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఎంపీడీవో వీరభద్రరావు తెలిపారు. 2025–26 సంవత్సరం గ్రామ పంచాయతీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల తదితర8 అంశాలపై 2 రోజుల శిక్షణా తరగతులకు నిర్వహిస్తు న్నామ న్నారు. ఈ అంశాలపై పలువురు నిపుణులు వివరణ ఇస్తారని ఆయన తెలిపారు. ఉదయం ఉదయం.10నుండి సాయంత్రం గం.05. వరకు మండల పరిషత్ సమావేశ మందిరం నందు ఈకార్యక్రమం జరుగుతుందని నర్సాపురం, మొగల్తూరు మండలాలకు చెందిన అన్ని గ్రామాల సర్పంచులు కార్యదర్శులు, హాజరు కావలసిందిగా కోరారు.2 మండలాలకు చెందిన ఎంపీపీలు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని ఎంపీడీవో తెలిపారు.

## వెలుగు ఏపీఎం నాయుడుకు జిల్లా స్థాయి అవార్డు



భీమవరంచ/నర్సాపురం, మేజర్ న్యూస్ : వెలుగు ఏపిఎం జక్కంపూడి నాయుడుకు డ్వాక్రా సంఘాల నిర్వహణలో జిల్లా స్థాయి అవార్డు లభించింది. సోమవారం భీమవరంలోని జిల్లా కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి చే ఈ అవార్డు అందుకున్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామానికి డ్వాక్రా సంఘాల నిర్వహణలో ఈ అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి





– అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలి

– జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం,మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో పాటు డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈరోజు వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 168 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు.

**-అందిన ఫిర్యాదులలో కొన్ని –** పాలకొల్లుకు చెందిన గుబ్బల సత్య నారాయణ తణుకు చందపర్రు గ్రామంలో ఉన్న 1.25 సెంట్లు భూమిలో చేపలు చెరువు సాగు చేస్తున్నానని, ఈ భూమి 50 సంవత్సరాలు నుండి నా స్వాధీనంలో ఉందని, క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నానన్నారు. ఈమధ్య చేసిన రీసర్వేలో 1.19 సెంట్లు మాత్రమే చూపించారన్నారు. తిరిగి ఈ సర్వే చేయించి 1.25 సెంట్లు వన్‌బి నందు నమోదు చేయాలని అర్జీని సమర్పించారు.పెనుగొండ మండలం, రామన్నపాలెం గ్రామానికి చెందిన పసుపులేటి దుర్గ అర్జీని సమర్పిస్తూ ఇటీవల నిర్వహించిన రిసర్వేలో తనకు ఉన్న 60 సెంట్లు భూమిని 54 సెంట్లుగా చూపించారని, 6 సెంట్లు భూమి పక్క వారి పొలంలో కలిసిందని, మండల తహసిల్దార్ ను కలిసిన సమస్య పరిష్కారం కాలేదని, దయచేసి తిరిగి రీ సర్వే చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరారు.దువ్వ గ్రామానికి చెందిన కుప్పాలా వెంకటరత్నం అర్జీని సమర్పిస్తూ తన వివాహ సమయంలో తన తండ్రి ఒక ఎకరం భూమిని పసుపు, కుంకుముగా ఇచ్చారని, అప్పటనుండి ఆ భూమి నా స్వాధీనంలోనే ఉందని, ఈమధ్య నా భూమిని ఆనుకొని ఉన్న దువ్వ ధానేశ్వరి అమ్మవారి దేవస్థానం వారు నా భూమిలో కొంత భాగం ఆక్రమించుకున్నారన్నారు. పలుమార్లు దేవస్థానం వారిని సంప్రదించగా సరిచేయలేదని,దానేశ్వరి దేవస్థానం వారు ఆక్రమించు కున్న భూమిని తిరిగి తనకు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.ఇరగవరం మండలం, రాపాక నివాసి వెంకట నరసమ్మ (83) అర్జీని సమర్థిస్తూ, తనకు నలుగురు సంతానమని అందరినీ ప్రయోజకులను చేసి వివాహాలు జరిపించానన్నారు. తన భర్త 2018లో చనిపోయారని తన కొడుకులు చూడనందున గత ఆరు సంవత్సరాల నుండి నా కుమార్తెల వద్ద ఉంటున్నానన్నారు. తన పేరును ఉన్న 25 సెంట్లు భూమిపై వచ్చే పంట కూడా నన్ను తిననివ్వడం లేదని అన్నారు. ఆ భూమి తాలూకు దస్తావేజులు నా కొడుకులు తీసుకు వెళ్లిపోయారని, ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతూ కుమార్తెలపై ఆధారపడి జీవిస్తున్నన్నారు. దయచేసి తన పోషణకు, వైద్య ఖర్చులకు అవసరమయ్యే సొమ్మును తన కొడుకుల నుండి ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామానికి చెందిన నార్ని శ్రీనివాస్ జవ్వాది వారి వీధి నుంచి కొటికలపూడి వారి వీధి వరకు సందు ఆక్రమణలకు గురైందని సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని వినతిపత్రం సమర్పించారు.పెనుగొండ గ్రామానికి చెందిన పితాని సత్యవతి వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. పాలకోడేరు మండలం విస్సా కోడేరుకు చెందిన వంగవరపు ఏసేబు తనకు కళ్ళు సరిగ్గా కనిపించడం లేదని,వికలాంగ ధ్రువీకరణ పత్రం ఉందని, తనకు వికలాంగు పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. సమావేశంలో వివిధశాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ నేత రామచంద్రరావుకు సన్మానం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కార్పొరేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కుకునూరి రామచంద్ర రావును రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఏ. సూర్యకుమారి గుంటూరులో ఘనంగా సత్కరించారు.

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతులు,సీనియర్‌సిటిజన్స్ కార్పొరేషన్ చైర్మన్ జి.నారాయణస్వామి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. రామచంద్ర రావును అభినందించారు.

# అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సై



– పొత్తులో భాగంగా మున్సిపాలిటీ బీజేపికి కేటాయించాలి

– నియోజకవర్గ సమన్వయకర్త మేకల సతీష్

**నరసాపురం,మేజర్ న్యూస్** : భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే రానున్న మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త మేకల సతీష్ స్పష్టం చేశారు. సోమవారం స్థానికంగా ఆయన నివాసంలో సూర్య ప్రతినిధితో మాట్లాడారు. నరసాపురం మున్సిపాలిటీ జనరల్ అయితే తాను, జనరల్ మహిళ అయితే తన భార్య మేకల కాశీ అన్నపూర్ణ ఎన్నికల బరిలో ఉండటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కూటమి ధర్మానికి అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. పార్టీ అధిష్టానం తమకు సీటు కేటాయిస్తే పోటీ చేస్తామని పార్టీలో వేరే వారికి కేటాయించినా వారి గెలుపు కోసం పనిచేస్తామన్నారు.బిజెపి క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, బిజెపి నాయకులు నీతి నిజాయితీగా పరిపాలన సాగిస్తారన్నారు.తాను నియోజకవర్గ బిజెపి ఇన్చార్జిగా ఉండి తన హయాంలో తమ పార్టీకి చెందిన వారికి 19 మందికి వివిధ పదవులు దక్కాయ అన్నారు.న్యాయంగా తమకు రావలసిన వాటా కోసం పార్టీ పరంగా ఎల్లవేళలా కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకుల మేలు కోసం పనిచేస్తామన్నారు. గతకొన్ని దశాబ్దాలుగా వ్యాపార పరంగా ఖాతాదారుల మన్ననలు పొంది వ్యాపారం సాగించాను అన్నారు.రాజకీయాల్లో సైతం బిజెపి పార్టీద్వారానీతి నిజాయితీ కలిగిన రాజకీయాలు చేస్తున్నానన్నారు.అదే మాదిరిగా ఈ పర్యాయం సైతం బిజెపి పార్టీకి నరసాపురం మున్సిపాలిటీ పొత్తులో భాగంగా కేటాయించాలని,కూటమి ధర్మంలో భాగంగా కోరుతున్నామన్నారు. జనసేన పార్టీకి ఎమ్మెల్యేగా బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీకి ఏఎంసీ చైర్మన్‌గా జక్కం శ్రీమన్నారాయణ నియోజకవర్గ స్థాయిలో ఉన్నారన్నారు.అదేవిధంగా తమ పార్టీకి మున్సిపల్ చైర్మన్ పదవి పొత్తులో భాగంగా కేటాయించినట్లయితే సమన్యాయం జరిగినట్లు ఉంటుందని ఆయన అన్నారు.ఇదే విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు సతీష్ తెలిపారు.

## చేపల చెరువుల వేలంపాట సొమ్ము ఏమయింది ?



**కామవరపుకోట/ జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్**: కామవరపుకోట మండలం రామన్న పాలెంలో సోమవారం గ్రామ సభ జరిగింది. సర్పంచ్ రాయంకుల తులసి అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామస్థులు అనేక సమస్యలపై మాట్లాడారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ కొన్నిచోట్ల సక్రమంగా లేదని, పారిశుద్ధ్యంలో భాగంగా ఎక్కడ బ్లీచింగ్ జల్లించటం లేదని, చేపల చెరువుల వేలంపాట సొమ్ము పంచాయతీ రికార్డుల్లో నమోదు కాకపోవడం,గ్యాస్ ఫిల్లింగ్ యూనిట్ పంచాయతీ తీర్మానం లేకుండా సర్టిఫికెట్ ఇవ్వటం తదితర అంశాలపై సభలో చర్చించుకున్నారు.టిడిపి నాయకులు మద్దిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ వారం రోజుల్లోగా ఈ సమస్యలను నూతన పంచాయతీ కార్యదర్శిగా వచ్చిన ప్రసాద్ ను పరిష్కరించాలని సూచించారు. సభలో ఉపసర్పంచ్ నార్ని సతీష్, పంచాయతీ సెక్రెటరీ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలప ట్రాక్టర్ పట్టి వేత



**టి.నరసాపురం,మేజర్ న్యూస్**: కామవరపుకోట వనసంరక్షణ సమితి( విఎస్ఎస్ ) నుంచి ట్రాక్టర్ పై అక్రమంగా కలప తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు అటవీ గార్డు విజయ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కొత్తగూడెం గ్రామానికి చెందిన నిజావరపు గోపి,ఉమాస్వామి,యోగీంద్ర వి ఎస్ ఎస్ నుంచి జామాయిల్ చెట్లు నరికి నంబరు లేని ట్రాక్టర్‌పై ఆదివారం రాత్రి కలప తరలిస్తుండగా అల్లంచర్లరాజుపాలెం వద్ద విఎస్ఎస్ అధ్యక్షులు శీలం వెంకటేశ్వరరావు కలప ట్రాక్టర్లను నిలువరించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న అటవీ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు వారిని గోపి మిగిలిన వారు భయభ్రాంతులకు గురి చేసి, కలపను అక్కడే దించి ట్రాక్టర్‌ను తరలించుకు పోయారు. ఈఘటనపై పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేసినట్లు అటవీ గార్డు విజయ్ తెలిపారు.

## టిడిపి నేత పొత్తూరి ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన



**నరసాపురం,మేజర్ న్యూస్** : పట్టణంలోని 7వ వార్డులో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వ ర్యంలో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక షాపులను సందర్శించి, గత ప్రభుత్వ కాలంలో ఉన్న వస్తువుల ధరలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 ప్రకారం లభిస్తున్న ధరలతో పోల్చి ప్రజలకు వివరించారు.కొత్త జీఎస్టీ విధానం వల్ల నిత్యావసర సరుకుల ధరలు తగ్గి, సాధారణ ప్రజలకు ఉపశమనం లభిస్తోందని ఆయన తెలిపారు. ప్రజల ందరూ కొత్త జీఎస్టీ విధానం ద్వారా అందుతున్న ప్రయోజన ాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు – ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భూపతి నరేష్, కోటిపల్లి గోపాలకృష్ణ, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కాగిత వెంకటేశ్వరరావు, పెంద్ర శ్రీనివాస్, దేశెట్టి సత్యనారాయణ, జక్కం కాశీ, నాగిడి రాంబాబు, తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీల నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం




– జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్

**బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్:** దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని, తల్లి,తండ్రి, దైవం అన్ని గురువే. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అన్నారు. మండలంలోని లంకపాకల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ సోమవారం సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులకు పాఠాలు చెప్పికొన్ని ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో ఉండే విద్యార్థులకు ఇంటిని మరిపించేలాసకల సౌకర్యాలు కల్పించాలని సరస్వతి దేవాలయాలుగా తీర్చిదిద్దాలనిసూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని తెలిపారు.తాను గిరిజన వసతి గృహంలో చదువు కున్నవాడినేనని గుర్తు చేశారు.విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను రుచిచూచి సంతృప్తిని వ్యక్తం చేశారు.


వంటగదిలో ఆహార పదార్థాలు తయారీ చేసేటప్పుడు, విద్యార్థులకు ఆహారం పెట్టేటప్పుడు సిబ్బంది తప్పనిసరిగ్గా చేతికి గ్లోజులు వేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు,పాటలు, సంగీతం, క్రీడలపై కూడా నేర్పాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్,ఇన్ ఛార్జ్ ఆర్డీవో,ఎస్సి కార్పొరేషన్ ఈడి యం.ముక్కంటి,జిల్లా ఆర్డబ్ల్యూయస్ అధికారి జి.త్రినాధబాబు, విద్యుత్ శాఖ ఈఈ ఫీర్ అహ్మద్ ఖాన్, గృహనిర్మాణ శాఖ ఈఈ కె.వి.వి.యస్.ప్రసాద్, డిప్యూటీ వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.సురేష్, వివిధ శాఖల మండల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో విజయవాడకి సంఘీ భావంగా ఉపాధ్యాయుల ర్యాలీ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యల సాధనకై అక్టోబర్ 7వ తేదీన ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గం తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి సంఘీభావంగా సోమవారం ఆగిరిపల్లి మండలంలోని ఫ్యాప్టో (ఎస్టియు,యుటిఎఫ్) సంఘాలు స్థానిక హై స్కూల్ సెంటర్ నుండి స్టేట్ బ్యాంక్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆగిరిపల్లి మండల ఫ్యాప్టో కన్వీనర్లు మక్కే వేణుగోపాలరావు, కలపాల అజరయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు కావస్తున్న పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను విడుదల చేయడం గాని,పి ఆర్ సి కమిటీని నియమించడం గాని, ఐఆర్ ను ఇవ్వడం గానీ ఇంతవరకు చేయలేదని,30 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసులను క్రమబద్ధీకరిం చడంలోగాని చొరవ చూపలేదని అన్నారు.జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడి నరసింహారావు ఉమ్మడి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి చౌటపల్లి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కు బోధనేతర కార్యక్రమాలు, యాప్‌ల భారం తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండల ఫ్యాప్టో నాయకులు అంకం వెంకటేశ్వరరావు,తాడి ప్రసాద్,జలసూత్రం వెంకటేశ్వరరావు,యు ఆర్ కే రాజు,ఎన్వి విఠల్,ఆర్ సాంబశివరావు, కే.ప్రభాకర్‌రావు,కే కోటేశ్వరరావు,కే రవి,జె రామకృష్ణ,టి బాలస్వామి జి.సుధీర్ బాబు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంలో చండి హోమం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం ఆంజనేయస్వామి మండపంలో పౌర్ణమి సందర్భంగా చండి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు 20 జంటలు పూజలు గావించారు ,అభిషేక పండిట్ బమ్మిడిపాటి వెంకన్న భక్తులుచే హోమంపూజలు చేయించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వ హణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు ఆలయ ధర్మకర్తలు, సూపర్నెంట్ వాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నక్కా వారి కుటుంబంలో కన్నీరుమున్నీరు




– వరుసగా గుండెపోటుతో ఇద్దరు సోదరుల మృతి

**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామ సొసైటీ అధ్యక్షులు నక్కా వేదవ్యాస శాస్త్రి కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న మరణాలు గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఒకే కుటుంబంలో కొద్ది రోజుల వ్యవధిలో ఇద్దరు సోదరులు గుండెపోటుతో కన్నుమూయడం అందరినీ కలిచివేసింది.సెప్టెంబర్ 28న శాస్త్రి అన్న నక్కా బాలాజీ హఠాన్మరణం చెందారు. గుండెపోటు కారణంగా ఆయన తుదిశ్వాస విడిచిన వార్త గ్రామంలో విషాదాన్ని నింపింది. బాలాజీ గ్రామంలో మంచి పేరు సంపాదించిన వ్యక్తి. ఆయన మరణం కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్రంగా కలిచివేసింది.ఈ విషాదం నుంచి కుటుంబం ఇంకా కోలుకోకముందే, ఈ నెల 4న మరో విషాదం చోటుచేసుకుంది. శాస్త్రి చిన్న సోదరుడు నక్కా మురళి తణుకు సుధా హాస్పిటల్లో మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. ఈ వరుస మరణాలతో నక్కా కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. అన్న మరణం బాధ ఇంకా చెదరకముందే మురళి కూడా మమ్మల్ని విడిచి వెళ్లిపోవడం చాలా బాధాకరం" అంటూ నక్కా వేదవ్యాస శాస్త్రి కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన మాటలు అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాలను తాకాయి. గ్రామ ప్రజలు వారి ఇంటికి వెళ్లి పరామర్శిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిఎస్టి పై అవగాహన సదస్సు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మధ్యాహ్నం కళాశాల ఎకనామిక్స్,కామర్స్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో జిఎస్టి 2.0 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పై పన్నులను భారీగా తగ్గించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని,తద్వారా ఆర్థిక కార్యకలాపాలు అభివృద్ధి చెందడం ద్వారా దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుందని అన్నారు.అనంతరం అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం.రాంబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు పన్నుల వ్యవస్థను గూర్చి, ప్రస్తుతం జిఎస్టి 2.0లో పన్ను స్లాబుల ద్వారా వినియోగదారులకు జరిగే మేలుని గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె అజయ్ కుమార్, టూరిజం డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్ పట్టాభి రామన్న, ఏలూరు సెట్వెల్ అకౌంటెంట్ వి ప్రసాదరావు,సూపరింటెండెంట్ కేజే కెన్నెడి, వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ఆర్ దుర్గాప్రకాష్,కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు వి వెంకట్రావు, టీవీఎస్ పద్మావతి, డాక్టర్ ఎం విజయకుమార్,ఎస్ పరమేశ,ఎం కృష్ణ చైతన్య,టి వెంకట దుర్గాప్రసాద్, డాక్టర్ పి.ఆర్ కావ్యశ్రీ ఎస్ సుస్మలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వై యన్ కళాశాలలో 'ఆధునిక యుగంలో మౌర్య పాలనపై ' వర్క్‌షాప్



**నర్సాపురం, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల చరిత్ర , రాజకీయ శాస్త్రము, భూగోళ శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఆధునిక యుగంలో మౌర్య పాలనా నిర్మాణాల ఔచిత్యం'అనే అంశముపై ఒకరోజు వర్క్‌షాప్‌ను సోమవారంనిర్వహించారు. ఈవర్క్‌షాప్‌నకు మల్కిపురం డిగ్రీకళాశాలకు చెందిన పి.సూర్య నారాయణరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి, 'మౌర్య పాలనా నిర్మాణాల ఔచిత్యం ఏమిటంటే, సమర్థవంతమైన పాలన,పౌర సంక్షేమం, రాజకీయ ఐక్యతను సాధించడంలో ఈ ప్రాచీన వ్యవస్థ నేటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని, కేంద్రీకృత పాలనా వ్యవస్థ, బ్యూరోక్రసీ, సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సమర్థవంతమైన న్యాయ వ్యవస్థ వంటి మౌర్యుల నమూనాలను ఆధునిక భారతదేశం తన పాలనా నిర్మాణంలో అవలంబించిందని, పౌర సంక్షేమానికి, ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, దీనికి తోడ్పడేలా పన్నుల వసూలు, ప్రజలజననమరణాల నమోదు,వాణిజ్యం వంటి వివిధ విభాగాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు అధ్యక్షత వహించగా, డీన్,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గంధం శ్రీరామకృష్ణ, హెచ్ ఆర్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ చినిమిల్లి శ్రీనివాస్, చరిత్ర శాస్త్ర విభాగాధిపతి ఎస్ సోమశేఖర్, డాక్టర్ ఎల్. మల్లేశ్వరరావు, పరిమి రామకృష్ణ, బయోటెక్ శ్యాంబాబు, మారుతి రావు, జాగ్రఫీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వాసవి మాత రథోత్సవం




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** ఏలూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో గల వాసవి మాత 58వ శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. వాసవి మాతను రాష్ట్రంలోని పురవీధులలో తిరిగే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏకైక వెండి రథం పై అమ్మవారి రథోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులతో, వివిధ వాయిద్య బృందాలతో, సాంప్రదాయం ఉట్టి పడే రీతిగా వీర హనుమాన్, కాళీమాత, వానరమూక, కేరళ వాయిద్య బృందం, బెంగళూరు కళాకారులతో ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ వాసవి మాతకు పూజలు చేసి గుమ్మడికాయతో దిష్టి తీసి కొబ్బరికాయలు కొట్టి రథోత్స వాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు 58 సంవత్సరాలుగా చేస్తున్న ఈ పూజా కార్యక్రమాలు, గత తొమ్మిది సంవత్సరాలుగా వెండి రథోత్సవం నిర్వహించడం చాలా శుభ పరిణామం అన్నారు. గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలందరూ స్వాగతిస్తున్నారని, గత కొంతకాలంగా ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని తెలియజేశారు.శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొర్లపర్ రాము మాట్లాడుతూ మా పెద్దలు మాకు అందించిన సాంప్రదాయ పద్ధతులను మా తరువాతి తరాలకు కూడా అందించే రీతిగా పూజాది కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. రథోత్సవ కమిటీ చైర్మన్ నారాయణ రాంబాబు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి 175 మంది కళాకారులతో ఈ రథోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి నున్న సుందర్రావు,కోశాధికారి బొగవిల్లి రమేష్,ఆలయ కార్యదర్శులు ఆలపాటి చిన్న,సత్యనారాయణ, అధిష్టానం, ప్రత్యేక ఆహ్వానితులు, వాసవి క్లబ్ సభ్యులు డైరెక్టర్లు, వనిత క్లబ్, మహిళా సంఘం సభ్యుల సహాయ సహకారాలతో రథోత్సవం పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా వైభవోపేతంగా బాణాసంచా నడుమ నిర్వహించామని నిర్వాహకులు తెలియజేశారు. 108 కళాశాలతో అమ్మవారి ఆడపడుచులు పెద్ద సంఖ్యలో రావడం కలశాలు చేతభూని పురవీధుల గుండా వాసవి మాత నామాలతో రథోత్సవంలో పాల్గొన్నారు.

# పరమేశ్వరునికి సేవ చేయడమంటే మహా భాగ్యం : ఎమ్మెల్యే అంజిబాబు




**– సోమేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం**
**– ఆలయ చైర్మన్‌గా చింతలపాటి బంగార్రాజు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** పరమేశ్వరుని పాదాల చెంత సేవా చేయడ మంటే ఎంతో మహాభాగ్యామేనని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పంచారామ క్షేత్రంలో ఒకటైన శ్రీసోమేశ్వర జనార్ధన స్వామి దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవస్థాన చైర్మన్‌గా చింతలపాటి బంగార్రాజు, సభ్యులుగా బ్రహ్మజ్యోసుల సత్య ప్రసాద్,బొచ్చు కృష్ణవేణి, పడమటి లీలా కుమారి, కృష్ణపాల వెంకట రామ, నాగేంద్ర విజయ లక్ష్మీకుమారి సాయి, యార్లగడ్డ రమేష్, బండి రమణ, పోతునూరి శ్యామ్, పెద్దింటి జ్యోతిమయి, కొప్పర్తి విజయ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కార్తీకమాసం, శివరాత్రి మహోత్సవాలతో పాటు శివాలయాలకు వచ్చే భక్తులకు పాలకవర్గ సభ్యులు మెరుగైన సేవలను అందించాలని, దేవాలయాల కృషి చేయాలని అన్నారు. శివాలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ చైర్మన్ చింతలపాటి బంగార్రాజు మాట్లాడుతూ మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ భక్తులకు మెరుగైన సౌకర్యాలను అందిస్తామన్నారు.

ఆలయ అభివృద్ధికి ఆలయ పాలకవర్గ సభ్యులను కలుపుకుని పని చేస్తామన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఆలయ ఈవో, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల ఓటు దోచుకొని మూడోసారి గద్దెనెక్కిన మోడీ




**– కాంగ్రెస్ నేతలు రామ్మోహన్, నోబుల్ ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ**

**కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్,** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన రావు అధ్యక్షతన కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా అవకతవకలపై కలిదిండి సెంటర్లో రెండో విడత సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు మేరకు వైయస్ షర్మిల నాయకత్వం లో కైకలూరు నియోజకవర్గం నాలుగు మండలాల కార్యకర్తలు అభిమానులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల స్వీకరణ ఉద్యమాన్ని నిర్వహించారు . మండలం లోని ఆయా గ్రామాల ప్రజలు స్పందిస్తూ సుమారుగా గంట సమయంలో 500 పైనే సంతకాలు చేశారు. కలిదిండి ప్రధాన రహదారి వెంబడి ఉన్న షాపులు వద్దకు,వాహనదారులు ఆటో మోటార్ సైకిల్ పై వెళ్లే వారి వద్ద స్వచ్ఛందంగా సంతకాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ ,నోబుల్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ, ప్రజల ఓటును దోచుకుని మూడోసారి గద్దెనెక్కారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల అధ్యక్షుడు కోయలగడ్డ పుల్లయ్య, కలిదిండి మండల అధ్యక్షుడు ఈదా పద్మారావు, మండవల్లి మండల అధ్యక్షుడు బుర్ల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను,వరిగంజి రెడ్డి, దండే సైమాన్ రాజ్,విల్సన్, శేషగిరి, సామ్యూల్ వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గురుబ్రహ్మ పురస్కారాన్ని అందుకున్న భాష్యం ఉపాధ్యాయులు




పెనుగొండ, మేజర్ న్యూస్: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన గురువులను సత్కరించేందుకు గోదావరి టాలెంట్ టెస్ట్, విద్యారంగ పత్రిక (ఎడ్యుకేషన్ స్పెషల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'గురుబ్రహ్మ అవార్డుల ప్రధానోత్సవం" రాజమండ్రి ఆనంద రీజెన్సీ పందిరి హాల్లో ఘనంగా నిర్వహించారని ఈ కార్యక్రమంలో తమ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఎన్ వి అప్పారావు ,తెలుగు ఉపాధ్యాయిని పి సీతారత్నం ,గురుబ్రహ్మ పురస్కారంతో సత్కరించబడ్డారని పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు. విద్యార్థుల మనసులను ప్రేరేపిస్తూ, ఓర్పుతో వారిని ఉన్నతులుగా తీర్చిదిద్ది, నిరంతర జ్ఞానాన్ని పంచుతూ, జ్ఞానాన్ని పెంచుతూ విద్యార్థులకు మార్గదర్శకత్వం చేస్తూ, వారి భవిష్యత్తును ఉజ్వలంగా ఉండేలా కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం అవార్డు గ్రహీతలను భాష్యం వెస్ట్ జోన్ ఇంచార్జ్ ఏ శ్రీమన్నారా యణ రెడ్డి,చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## శ్రీ గంగానమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**




**పెదవేగి,మేజర్ న్యూస్ :**శ్రీ గంగానమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. సోమవారం రాయన్నపాలెంలో గంగానమ్మ, పోతురాజు స్వామి,నాగేంద్ర స్వామి వార్ల విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో జరిగిన శ్రీ గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ రెండు ఆలయాల నిర్మాణానికి కృషిచేసిన కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు అభినందనలు తెలియజేస్తు న్నానని,గంగానమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆలయంలోని అమ్మవార్లకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మె ల్యేని కమిటీ సభ్యులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

## 10న భీమవరంలో పింఛన్ అదాలత్

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్ న్యూస్ : జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి** పిజిఆర్ఎస్ సమావేశం అనంతరం జిల్లా అ ది, కా ం ు ల తో మాట్లాడుతూ అక్టోబర్ 10వ తేది ఉదయం 10 గంటలకు భీమవరం ఎస్ఆర్ కెఆర్‌కె ఆడిటోరియంలో ఏపీ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ ఆధ్వర్యంలో పింఛన్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్నవారు,రిటైర్డ్ ఉద్యోగులుఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించు కోవచ్చాన్నారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉప కార్యాలయాలకు సమాచారం అందించి వారికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి పెన్షన్ అదాలత్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న పింఛను మంజూరు, జిపిఎఫ్, మిస్సింగ్ క్రెడిట్ సంబంధించి అన్ని సమస్యలను ఈ పింఛన్ అదాలతోలో పరిష్కరించు కోవచ్చు అన్నారు. దీనిలో భాగంగా సందర్భంగా ఈ నెల 9వ తేదీన పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందరూ హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి





**– పారదర్శకంగా,నాణ్యతతో ఉండాలి – పిజీఆర్ఎస్ లో 248 అర్జీలు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవచూపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విఅధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితోపాటు జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వర రావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, సర్వే ఏడి అన్సారీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందు కు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు.

**– అందిన అర్జీలలో కొన్ని –** పెదపాడు మండలం చిన్న సత్యవోలు గ్రామానికి చెందిన సింగవరపు వెంకట అప్పారావు తన భూమి గ్రామ సర్వేఆర్.ఎస్. నెం.453 ప్రక్కన ఉన్న భూమిని కొందరు చేపల చెరువు త్రవ్వివున్నారని దీని వలన చుట్టుప్రక్కల ఉన్న తమ అపరాల పంటలకు నష్టంవాటిల్లు తుందని కనుక అధికారులు పరిశీలించి తమకు నష్టపరిహారం అందించాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఏలూరు పట్టణానికి చెందిన దొండపాటి విశాల్ ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజి లో బిటెక్ మొదటి సంవత్సరంలో జాయిన్ అయి బిటెక్ మొదటి సంవత్సరం పూర్తిచేశానని, తనకు అనారోగ్యం, కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం నేను గోపన్నపాలెం పిఇటి కాలేజి నందు జాయిన్ అయినానని, గతంలో నేను చదివిన బిటెక్ ఇంజనీరింగ్ కాలేజిలో మొదటి సంవత్సరం పూర్తిచేసిన బిటెక్ సర్టిఫికేట్ ఇవ్వమని అడిగితే కాలేజి వారు రూ.75వేలు కడితేనే ఇస్తామని చెబుతున్నారని, కావున తమరు నాకు బిటెక్ చదివిన మొదటి సంవత్సరం సర్టిఫికేట్ ఇప్పించమని అర్జీ అందజేశారు. ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామానికి చెందిన గాజాల గోవర్ధన తనకు ఆధారమైన 5సెంట్లు భూమిలో ఇల్లు నిర్మించుకొని దానిలో నివాసం ఉంటున్నానని, నిమ్మగడ్డ విజయక్రాంతి అనుఆమె మా ఇంటి నుంచి వెళ్లగొట్టారని, కావున అధికారులు వచ్చి సర్వేచేసి తన ఇల్లును తనకు ఇప్పించమని అర్జి అందజేశారు. పోలవరం మండలం పాతపేటకు చెందిన కత్తవ వెంకటలక్ష్మి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. చాట్రాయి మండలం చీపురుగూడెంకు చెందిన ఘంటసాల వెంకటేశ్వరరావు తనకు పించన్ మంజూరు చేయుమని కోరుతూ అర్జీఅందజేశారు. టి.నర్సాపురం మండలం మక్కినవారిగూడెంకు చెందిన చక్రపు సాయమ్మ నా కుమారునికి తన ఇల్లు, స్థలం వ్రాసి ఇచ్చానని అప్పటి నుంచి తనను పట్టించుకోవడం లేదని, ఇచ్చిన ఇల్లును, స్థలంను తిరిగి తనకు ఇప్పించమని అర్జీ అందజేశారు. సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో 200 సోమవారం జరిగిన పీజిఆర్ఎస్కార్యక్రమంలో 248 దరఖాస్తులు అందాయి. దరఖాస్తు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

# గొంతేరమ్మ తల్లి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక 14వ డివిజన్ పోణింగి గ్రామం నందు గొంతేరమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, మాజీ ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, డివిజన్ ఇంచార్జ్ గొంగాడి బోసు బాబు,నీటి శాఖ ప్రెసిడెంట్ తెర్లి వెంకన్న, కార్పొరేటర్ దారపు తేజ, డివిజన్ నాయకులు గొంగడి సాంబశివరావు, కంచన రామకృష్ణ, తెర్లి రాంబాబు, యోహాను, తుమ్మల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు..

# ఘనంగా సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ రవి ప్రమాణ స్వీకారం





**విజయవాడ /నర్సాపురం, మేజర్ న్యూస్ :** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ నూతన చైర్మన్‌గా మండలపు రవి కుమార్ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ హాజరై, మందలపు రవికుమార్‌కి అభినందనలు తెలిపారు. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రులు పార్థసారథి, కందుల దుర్గేష్, టిడిపి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ,శాసన సభ్యులు కామినేని శ్రీనివాసరావు, సొంగ రోషన్ కుమార్, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం చైర్మన్ వలవల మల్లికార్జున్ రావు (బాబ్జీ), మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు ముళ్ళపూడి బాపిరాజు,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తదితర ప్రముఖులు ఈకార్యక్రమంలోపాల్గొని ఆశీర్వచనాలు తెలిపారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర యువతలో విజ్ఞానం, పరిశోధన అభిరుచి పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని, సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ వేదికగా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే విధంగా విధులను నిర్వహిస్తానని అన్నారు.

## జి ఎస్ టి ఫలాలు సద్వినియోగం చేసుకోవాలి



**– ఎంపీడీవో నిఖిల్ మధు శరణ్**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ఫలాల ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీడీవో నిఖిల్ మధు శరణ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో సూపర్ జీఎస్టీ–2.0పై వర్తక వ్యాపారస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిఖిల్ మధు శరణ్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టితో సగటు మనిషి సంతోషంగా ఉన్నాడని అన్నారు. జీఎస్టీ ఫలాలతో అన్ని వర్గాల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. వ్యాపారస్తులు సూపర్ జీఎస్టిపై ప్రజలకుఅవగాహన కల్పించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి–2 బుచ్చిరాజు మాట్లాడుతూ సూపర్ జీఎస్టి తగ్గింపుపై అక్టోబర్ 9న అన్ని పాఠశాలలో వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కోరుకొండ సూరిబాబు, వ్యాపారస్తులు కక్కిరాల చక్రి, కక్కిరాల శ్రీను, కక్కిరాల రాజేష్, చిట్లూరి సూర్యచంద్రరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ రవిని అభినందించిన ఎమ్మెల్యే రోషన్



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సైన్స్అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్‌గా రవి మందలపు నియమితులైనందుకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విజయవాడలో సోమవారం రాష్ట్ర చైర్మన్ రవి కుమార్ మందలపు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ స్వీకరణ మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ రవితో నేను కూడా ఎన్.ఆర్.ఐ గా యూఎస్ఎలో ఉన్నాను. ఎమ్మెల్యేగా నేను ఎన్నికయ్యాను,ఆయనను చూసి నేను కమీట్ మెంట్ ఏమిటో తెలుసుకున్నాను. టిడిపి పార్టీ ప్రతిపక్షంలో ఉండగా సీఎం చంద్రబాబు నాయుడును అన్యాయంగా జైలులో పెట్టినప్పుడు రవి మందలపు చేసిన సేవలను కొనియాడారు. నాలాంటి వారికి రవి చాలా అవసరం వారి ఇంకా ఉన్నత స్థానాల్లో అధిరోహించాలని ఆకాంక్షించారు. పార్టీకి వారి సపోర్టు చాలా అవసరం అని ఎమ్మెల్యే రోషన్ కుమార్ రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య (చంటి), పశ్చిమగోదావరి జిల్లా మాజీ జడ్పిటిసి చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు,చింతల పూడి నియోజకవర్గంలో నాలుగు మండలాల నుండి నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి,కోనేరు సుబ్బారావు, ఏలూరి హరి రామ కృష్ణ,ఘంటా సుధీర్ బాబు,కొండ్రెడ్డి కిషోర్,గరిమెళ్ళ చలపతిరావు, నెక్కలపూడి గంగాధరరావు, పెదబాబు,తదితరులు పాల్గొన్నారు. రవికుమార్ మందలపును అభినందించారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సోమవారం రైలు పట్టాలను దాటుతున్న సమయంలో వ్యక్తిని రైలు ఢీకొనడంతో అతను ఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు పవర్ పేట రైల్వే వంతెన వద్ద చోటుచేసుకుంది. ఆదివారపు పేటకు చెందిన మునిశెట్టి బంగారు బాబు (40)అనే వ్యక్తి స్థానికంగా ధోబి పని చేస్తూ కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. రైలు పట్టాలు దాటుతుండగా ఈ ఘటన జరిగింది. రైల్వే హెచ్ సి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.